KR TV


# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...


## నేటిమాట

"""స్వార్థం" నుండి విముక్తి పొందినప్పుడే ఆ మనిషి "విలువ" అంచనా వేయబడుతుంది... "

-ఆల్బర్ట్ ఐన్‌స్టీన్





Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :38 | మంగళవారం , 07 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


# ఏసీబీ ఆఫీసు వద్ద 'హైడ్రామా'





To
Sri. Majid Khan
DSP.CIU. Anti-Corruption Bureau
Road No.12, Banjara Hills,
MLA Colony, Hyderabad-500 034

Subject: FIR No.12/RCO-CIU-ACB-2024 dated 18.12.2024

Ref: Your notice dated 02.01.2025

Your attention is invited to the above subject and reference cited.

2. The FIR No.12/RCO-CIU-ACB-2024 dated 18.12.2024 registered by ACB of the State of Telangana against me is challenged by me before the Hon'ble High Court of Telangana under Section 528 of BNSS 2023 in Crl P.No.15847/2024 and the same was heard finally on 31.12.2024 and reserved for orders. You are party to the case and elaborate submissions were made on your behalf.

3. Since the Crl P.No.15847/2024 is reserved for Judgement and Judgement may be pronounced at any time, however pending pronouncement orders in the case, you had issued the subject notice to appear before you on 06.01.2025 to "furnish the information and documents pertaining to the case".

3. However, in your notice you have not given details of the information and documents sought from me pertaining to the case. You are requested to give details of the documents sought from me pertaining to the case to take further necessary action at my end after giving reasonable time for the same. Being a law-abiding citizen, I will cooperate in the matter subject to constitutional and legal rights as provided by law.

4. Since the matter is finally heard and reserved for order, you may consider deferring the same till the judgement is pronounced in the case and to proceed further in accordance with law subject to the orders of the Hon'ble High Court.

Thanking You.

- కేటీఆర్ కారును అడ్డుకున్న పోలీసులు
- అడ్వొకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టు
- అనుమతించని పోలీసులు
- లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఇచ్చిన కేటీఆర్
- నోటీసులో కేసుకు సంబంధించి ఎలాంటి పత్రాలో కోరారో స్పష్టత లేదు
- పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గరే ఉంది
- క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉంది, తీర్పు వచ్చేదాకా గడువు ఇవ్వండి
- రాజమౌళి కంటే పోలీసులు మంచి కథలు రాస్తున్నారు
- రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను కాలరాయకండి
- ఇచ్చిన హామీలు నుండి దారి మళ్లించేందుకే కేసు
- కేసులకు భయపడేది లేదు
- రేస్ నిర్వహించిన గ్రీన్ కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ.కోట్లలో లబ్ధి అని ప్రభుత్వం ఆరోపణ

హైదరాబాద్ ,06 జనవరి(క్రాంతిన్యూస్ ): ఏసీబీ కార్యాలయంలో కేటీఆర్ విచారణ వేళ ఉత్కంఠ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఏసీబీ సమన్ల మేరకు విచారణకు హాజరయ్యేందుకు కేటీఆర్ వచ్చారు. కానీ, ఏసీబీ కార్యాలయం ముందు కేటీఆర్ వాహనాన్ని పోలీసులు నిలిపివేశారు. కేటీఆర్ వెంట న్యాయవాదులు వెళ్ళకూడదంటూ పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. దీని పైన కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏసీబీ అధికారు లకు లేఖ ఇచ్చి కేటీఆర్ వెళ్లిపోయారు. దీంతో, ఇప్పుడు ఏసీబీ ఏం చేస్తుందనేది ఉత్కంఠ పెంచుతోంది.

### కేటీఆర్ తీవ్ర అసహనం

ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు.

2 లో

# నవోదయలో 'టీ'చకులు



- విద్యార్థినులకు లైంగిక వేధింపులు
- నిజాంసాగర్ నవోదయలో ఘటన
- నలుగురు టీచర్లపై పోక్సో కేసులు, అరెస్ట్

బాన్సువాడ,06జనవరి(క్రాంతిన్యూస్) :విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నలుగురు ఉపాధ్యాయులను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో విధులు నిర్వహిస్తోన్న ఉపాధ్యాయులు కొంతకాలంగా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. వారం రోజుల క్రితం విద్యార్థినుల ఫిర్యాదు మేరకు ఓ ఉపాధ్యాయుడిపై పోక్సో చట్టం కింద కేసు చేశారు.

2 లో

## హైడ్రా ప్రజావాణి.. ఒక్కరోజులో 83 ఫిర్యాదులు



హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి.

2 లో



3లో

### తెలంగాణ ఓటర్ల సంఖ్య 3.35 కోట్లు..

సవరించిన జాబితా వెల్లడించిన ఈసీ



5లో

### తీరు మారని బిజెపి నేత..

-మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు

-కంటతడిపెట్టిన ఢిల్లీ సీఎం అతిషి



5లో


### ఆర్మీ వాహనాన్ని పేల్చివేసిన మావోయిస్టులు, 9 మంది జవాన్లు మృతి



### జనవరి17న ఏపీ కేబినెట్ భేటీ..

4లో

## రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ప్రారంభం..



హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): ట్రాఫిక్ రద్దీ నివారించేందుకు మరో ముందడుగు పడింది. నగరంలో ఆరాంఘర్ – జూపార్క్ ఫ్లై ఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. నగరం నుంచి బెంగుళూరు హైవేకు ఉన్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకూ 4.08 కిలోమీటర్ల పొడవునా దాదాపు రూ.800 కోట్లతో ఈ పైవంతెనను బల్దియా నిర్మించింది.

2 లో

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభించిన ప్రధాని మోదీ!




హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంతో మరొక మైలురాయి పడింది. దాదాపు 100 సంవత్సరాల తర్వాత హైదరాబాద్ నగరంలో రూపుదిద్దుకున్న మరో నూతన రైల్వేస్టేషన్ చర్లపల్లి టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించారు. రూ.428 కోట్లతో ఆధునికీకరించిన ఈ టెర్మినల్ లో తొమ్మిది ప్లాట్ ఫామ్స్, ఐదు ఎస్కలేటర్లు, తొమ్మిది లిఫ్ట్ లు, రెండు ఫుట్ ఓవర్ వంతెనలు అందుబాటులోకి వచ్చాయి. క్రమక్రమంగా కొన్ని ప్రధానమైన దూర ప్రాంత రైళ్లను ఈ టెర్మినల్ కు మార్చబోతున్నారు

5లో

### ప్రధాని మోదీకి సీఎం రేవంత్ వినతుల వెల్లువ!

సకల హంగులతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఇవాళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్ విధానంలో ప్రారంభించారు. చర్లపల్లి టెర్మినల్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో తెలంగాణా అభివృద్ధికి అనేక ప్రాజెక్ట్ లను కేంద్రం ఇవ్వాల్సి ఉందని, ఆ చిట్టాను కేంద్రానికి విన్నవించారు.




3లో

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు

హైదరాబాద్,06జనవరి(క్రాంతిన్యూస్ ): ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు రాంగోపాల్‌పేట్ పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఆయన కిమ్స్ ఆస్పత్రికి ఎప్పుడు రావాలనుకున్నా తమకు ముందుగా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మేరకు గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లి బన్నీ మేనేజర్ కరుణాకర్‌కు నోటీసులు అందించారు.

## భారత్‌లో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు

- ☐ భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసుల సంఖ్య 6
- ☐ బెంగుళూరులో 2, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1, కోల్‌కతాలో 1, చెన్నైలో 2 కేసులు
- ☐ బెంగళూరులో కోలుకున్న వైరస్ సోకిన మూడు నెలల చిన్నారి
- ☐ ఈ వైరస్ కొత్తదేమి కాదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ ప్రకటన
- ☐ జులై లేదా ఆగస్టు నుంచి డిసెంబర్ లేదా జనవరి వరకు ప్రతీ ఏడాది ఈ కేసులు నమోదు అవుతాయి
- ☐ చైనాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ప్రకటన
- ☐ హెచ్‌ఎంపీవీ ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుంది
- ☐ సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు
- ☐ చిన్నారులు, వృద్ధుల్లో ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది
- ☐ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఇది ఎక్కువ ప్రభావం చూపిస్తుంది
- ☐ కొవిడ్ వైరస్‌లా వ్యాప్తి చెందేది కాదు



2 లో


భారత్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. తాజాగా చెన్నైలో మరో ఇద్దరు చిన్నారుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. దీంతో దేశంలో మొత్తం హెచ్‌ఎంపీవీ కేసుల సంఖ్య 6కి చేరింది. బెంగళూరులో వైరస్ సోకిన మూడు నెలల చిన్నారి కోలుకుంది. ఆస్పత్రి నుంచి కూడా డిశ్చార్జ్ చేశారు. మరో 9 నెలల చిన్నారికి ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. అలాగే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 2 నెలల చిన్నారి, కోల్‌కతాలో 5 నెలల చిన్నారిలో కూడా ఈ వైరస్‌ను గుర్తించారు.

### హెచ్‌ఎంపీవీ లక్షణాలు, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే

చైనాలో విజృంభిస్తోన్న హ్యూమన్ మెటాప్?న్యూమోవైరస్ ఇప్పుడు ఇండియాకు కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలో వైరస్ సోకకుండా ఫాలో అవ్వాల్సిన టిప్స్ ఇవే.

1. దగ్గు, ముక్కు కారడం, గొంతు నొప్పి, జ్వరం HMPV సాధారణ లక్షణాలేనట. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, న్యూమోనియా, ఆస్తమా ఎక్కువ కావడం, గురక, గొంతు బొంగురుపోవడం తీవ్రమైన లక్షణాలుగా చెప్తున్నారు.

2. చేతులు శుభ్రం చేసుకోవడం, శానిటైజర్ ఉపయోగించడం వంటివి వైరస్?ను దూరం చేయడంలో హెల్ప్ చేస్తాయని.. కాబట్టి అందరూ దీనిని ఫాలో అవ్వాలంటున్నారు.



7లో

### గంభీర్ కోచింగ్ వర్కవుట్ కాదా..? టీమిండియా భవితవ్యం ఏంటీ..?

# ఏసీబీ ఆఫీసు వద్ద 'హైడ్రామా'

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ):
తనను అడ్వొకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. అందులో ఏముందంటే..

ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

కాగా, ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఏసీబీ కార్యాలయానికి రమ్మన్నారు. అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా, ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నా వద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. నా వాదనను ఇప్పటికే హైకోర్టులో చెప్పా. న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీస్‌కు వచ్చా.

నా లాయర్‌ను నాతో రావొద్దని చెబుతున్నారు. రాజమౌళి కంటే మంచి కథలు రాస్తున్నారు. మిమ్మల్ని నమ్మను అని పోలీసులతో చెప్పా. టాలీవుడ్ దర్శకుల కంటే కొత్త కొత్త కథలు రాస్తున్నారని అన్నాను. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగపరంగా నాకు ఉన్న హక్కు. నేను మర్యాదగా విచారణకు సహకరిస్తున్నా. ఇంతమంది పోలీసులు ఎందుకు? న్యాయవాదిని అనుమతించబోమని ఏసీబీ వాళ్లు చెప్పాలి. పోలీసులు ఎందుకు చెబుతున్నారు. హైకోర్టులో ఏసీబీ వాళ్లు గంటలు గంటలు వాదనలు వినిపించారు. ఇవాళ కొత్తగా శోధించి.. సాధించేదేమీ లేదు.

రైతు భరోసా ఎగ్గొట్టారు. దాని నుంచి దారి మళ్లించేందుకే ఈ నాటకాలు. ఇలాంటి నాటకాలకు భయపడం, బాధపడం. నేను ఇక్కడికి రాగానే మా ఇంటిపై దాడులు చేయిస్తారన్న సమాచారం ఉంది. రేవంత్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసే వరకు కొట్లాడుతాం. కేసులు ఎన్ని పెట్టినా భయపడేది లేదు. నాతోపాటు లాయర్లు ఉంటే వాళ్లకు వచ్చిన నష్టం ఏంటి? అని కేటీఆర్ ప్రశ్నించారు.

తన న్యాయవాదిని తన వెంట అనుమతించకపోవడంపై కేటీఆర్ పోలీసులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తన వెంట లాయర్లు ఎందుకు రాకుడదని.. వస్తే మీకు వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. దాదాపు అరగంటపాటు అక్కడ ఎదురుచూసిన కేటీఆర్.. చివరికి ఏసీబీ ఆఫీసులోపలికి వెళ్లకుండానే వెనుదిరిగారు. రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు.

మరోవైపు, విచారణకు అడ్వకేట్‌కు అనుమతి ఇవ్వాలంటూ ఏసీబీకి కేటీఆర్ న్యాయవాది నోట్ ఇచ్చారు. నోట్ తీసుకున్న ఏసీబీ అధికారులు లాయర్లను వెంట పంపించేందుకు అనుమతించలేదు. చట్ట ప్రకారం ప్రతి పౌరుడికి ఉన్న తన హక్కులను వినియోగించుకోవచ్చునని.. లాయర్లను లోపలికి అనుమతించకపోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీసు నుంచి కేటీఆర్ వెళ్లిపోయారు. అటు నుంచి నేరుగా తెలంగాణ భవన్ కు వెళ్లి పార్టీ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. కాగా.. కేటీఆర్ విచారణకు హాజరయ్యే ముందు నందినగర్‌లోని తన తండ్రి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఇంటికి వెళ్లారు. అక్కడ లీగల్ టీమ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫార్ములా ఈ కారు రేసు కేసుకు సంబంధించి ఏసీబీ ప్రశ్నలపై ఎలా స్పందించాలి, చెప్పాల్సిన సమాధానాలపై లాయర్లతో చర్చించారు.

### కీలక అంశాలు బయటపెట్టిన ప్రభుత్వం

మరోవైపు, ఫార్ములా ఈ రేస్ వ్యవహారానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక అంశాలను బయటపెట్టింది. రేస్ నిర్వహించిన గ్రీన్ కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ.కోట్లలో లబ్ధి చేకూరినట్లు తెలిపింది. ఎన్నికల బాండ్ల ద్వారా ఆ పార్టీకి రూ.41 కోట్లు చెల్లించినట్లు చెప్పింది. గ్రీన్ కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు పేర్కొంది. 2022, ఏప్రిల్ 8 - అక్టోబర్ 10 మధ్య ఇవి కొనుగోలు చేసినట్లు వెల్లడించింది.

అటు, దీనిపై స్పందించిన కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. గ్రీన్ కో సంస్థ 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చిందని.. 2023లో ఫార్ములా ఈ రేస్ జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్ కో బాండ్లు ఇచ్చిందని.. ఫార్ములా ఈ రేస్ కారణంగా గ్రీన్ కో నష్టపోయిందని వివరించారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుందని నిలదీశారు. దేశవ్యాప్తంగా అన్ని పార్టీలకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

### మరో సారి నోటీసులు

ఫార్ములా ఈ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన అధికారులు.. నోటీసులిచ్చారు. ఈసారి కూడా లీగల్ టీంకు అనుమతి లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఇప్పటికే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులిచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి హాజరయ్యారు. అయితే, ఆయన వెంట లాయర్లను పోలీసులు అనుమతించకపోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## ఈ రోజు ఈడీ విచారణ.. హాజరు కాలేనన్న కేటీఆర్

ఫార్ములా-ఈ కేసులో ఈడీ జారీ చేసిన నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు స్పందించారు. ఈ నెల 7న విచారణకు రావాలని ఈడీ నోటీసుల్లో ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు.

గత వారం కిందట ఫార్ములా-ఈ రేస్ వ్యవహారం కేసులో కేటీఆర్‌కు ఈడీ నోటీసులు పంపింది. ఈ నెల 7న విచారణకు రావాలని కోరింది. కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో ఆదేశించగా.. హాజరయ్యేందుకు గడువు కోరారు.

### క్వాష్ పిటిషన్‌పై రేపు తీర్పు

కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం ఉదయం తీర్పును వెలువరించనున్నది. ఫార్ములా-ఈ రేస్‌లో ఏసీబీ కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇప్పటికే హైకోర్టు ఇరువర్గాల వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. అయితే, తీర్పును వెలువరించే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది. ఈ కేసులో మంగళవారం ఉదయం 10.30 గంటలకు కోర్టు తీర్పును వెల్లడించే అవకాశం ఉంది.

# హైడ్రా ప్రజావాణి.. ఒక్కరోజులో 83 ఫిర్యాదులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# భారత్‌లో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు

మొదటి పేజీ తరువాయి

తాజాగా చెన్నైలో ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకినట్లు వైద్యులు ప్రకటించారు. ప్రస్తుతం వీళ్లకు చికిత్స జరుగుతోంది.

ఇలా హెచ్‌ఎంపీవీ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. వివిధ దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం కలిగిన శ్వాసకోస వ్యాధుల కేసులు నమోదైనట్లు చెప్పింది. ఇలాంటి కేసులు భారత్‌లో పెరిగినా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. కేంద్ర ఆరోగ్యశాఖ కూడా ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తోందని స్పష్టం చేసింది .

మరోవైపు హెచ్ఎంపీ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ కొత్తదేమి కాదని గతంలో కూడా ఇలాంటి హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జులై లేదా ఆగస్టు నుంచి డిసెంబర్ లేదా జనవరి వరకు ప్రతీ ఏడాది ఈ కేసులు వస్తాయన్నారు. దగ్గు, జలుబు, జ్వరం లాంటి సాధారణ లక్షణాలే ఉంటాయని.. చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే దీని తీవ్రత పెరిగినప్పుడు ఆక్సిజన్ అందించాల్సి ఉంటుందని తెలిపారు .

### కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కీలక ప్రకటన

హెచ్‌ఎంపీవీ వైరస్‌పై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కీలక ప్రకటన చేశారు. దీనిపై అప్రమత్తంగా ఉన్నామని..




ఈ వైరస్ కొత్తది కాదని.. 2001లోనే గుర్తించినట్లు వెల్లడించారు. అయినప్పటికీ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని.. పొరుగుదేశాల్లో ముఖ్యంగా చైనాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. ఇది మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని.. ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేదని తెలిపారు.

హెచ్‌ఎంపీవీ ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని.. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయని కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టర్ డాక్టర్ అతుల్ గోయల్ తెలిపారు. చిన్నారులు, వృద్ధుల్లో ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుందని.. సీజనల్ శ్వాసకోశ సంబంధిత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్‌లోని ఆస్పత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడం సహా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### సాధారణ వైరస్..!

హ్యూమన్ మెటానిమోవైరస్ ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్ఫెక్షన్లలో 12 శాతం వరకూ ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ను పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఇది ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. సాధారణంగా 11 ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా ఇది కనిపిస్తుండగా.. తొలిసారిగా దీన్ని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు.

మరోవైపు, బెంగుళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇది కొవిడ్ వైరస్‌లా వ్యాప్తి చెందేది కాదని.. అందువల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని విజ్ఞప్తి చేసింది. ఎవరైనా దగ్గు, తుమ్మిన సమయంలో నోరు, ముక్కు కప్పి ఉంచుకోవాలని.. తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించింది. వాడిన టిష్యూ పేపర్లు తిరిగి ఉపయోగించొద్దని.. రుమాలు, తువ్వాలు షేర్ చేసుకోవద్దని పేర్కొంది. వైరస్ లక్షణాలు ఉన్న వారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది.



## హెచ్‌ఎంపీవీ లక్షణాలు, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే

మొదటి పేజీ తరువాయి

**3.** **5 నుంచి 16 శాతం కేసులు న్యుమోనియా వంటి తీవ్రమైన బ్రీతింగ్ ఇన్?ఫెక్షన్లకు దారితీస్తున్నట్లు నిపుణులు చెప్తున్నారు. అంతర్లీన సమస్యలుంటే పరిస్థితి తీవ్రంగా మారొచ్చట.**

**4.** **పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని.. వాటిని తాకిన తర్వాత కచ్చితంగా చేతులు వాష్ చేసుకోవాలని, మొబైల్ ఉపయోగించిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు.**

**5.** **నీరసంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకపోవడమే మంచిదని చెప్తున్నారు. తుమ్ము, దగ్గిన సమయంలో చేతిని అడ్డం పెట్టుకోవాలట. ఫిజికల్ డిస్టెన్స్ మెయింటైన్ చేయాలని చెప్తున్నారు.**

# రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ప్రారంభం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ):
గతేడాది డిసెంబరులో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా కొన్ని కారణాల వల్ల నిలిచిపోయింది. ఎస్ఆర్‌డీపీలో భాగంగా నిర్మించిన ఈ ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ తర్వాత నగరంలో రెండో అతి పెద్ద వంతెన కావడం విశేషం. నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు జీహెచ్ఎంసీ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా పైవంతెనలు, ఆర్వోబీలను నిర్మిస్తూ ట్రాఫిక్ ఇక్కట్లను దూరం చేస్తోంది.

భాగ్యనగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రాజెక్ట్ (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా రూ.5,937 కోట్ల అంచనా వ్యయంతో జీహెచ్ఎంసీ 42 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ప్రయాణ వేగాన్ని పెంచడం, సమయాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, కనిష్ట భూ సేకరణ నిధుల ఆధారంగా ఎస్ఆర్‌డీపీకి ప్రాధాన్యత ఇచ్చారు. జూపార్క్ ఫ్లైఓవర్ 23వ ఫ్లైఓవర్ కాగా.. ఇప్పటికీ 14 చోట్ల ఆర్వోబీ, ఆర్‌యూబీలు అందుబాటులోకి వచ్చాయి. ఓవైసీ ఫ్లై ఓవర్, అబ్దుల్ కలాం ఫ్లై ఓవర్, చాంద్రాయణగుట్ట ఫ్లై ఓవర్ అందుబాటులోకి తీసుకురాగా.. ఆరాంఘర్ - జూపార్క్ ఫ్లై ఓవర్‌తో శంషాబాద్ విమానాశ్రయం వరకూ ప్రయాణం సాఫీగా సాగనుంది. ఆరాంఘర్, శాస్త్రిపురం, కలాపత్తర్, దారుల్ ఉల్ం, శివరాంపల్లి, హసన్ నగర్ జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీకి శాశ్వత ఉపశమనం లభించనుంది. నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు రవాణా మెరుగుపరచడమే కాకుండా సిగ్నల్ ఫ్రీ రవాణా వ్యవస్థకు దోహదపడనుంది.

### 'పైవంతెనకు మన్మోహన్ సింగ్ పేరు!'

వైఎస్ హయాంలో అతి పెద్ద ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించుకున్నామని.. మళ్లీ ఇప్పుడు రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకుని మనకు మనమే పోటీ అని నిరూపించుకున్నామని సీఎం రేవంత్ అన్నారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం లాంటి ప్రాజెక్టులు చేపట్టాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ అభివృద్ధికి ఎవరితో కలిసి పనిచేయడానికైనా మేం సిద్ధం. ఎంఐఎంను కలుపుకుని ముందుకు వెళ్తాం. ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ.. ఒరిజినల్ హైదరాబాద్. అభివృద్ధికి నిధులివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పనులు పూర్తి చేసే బాధ్యత ఇక్కడి ప్రజా ప్రతినిధులదే. త్వరలోనే గోషామహల్ లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తాం. ఈ ఫ్లై ఓవర్‌కు డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని సూచిస్తున్నా.' అని సీఎం పేర్కొన్నారు.

### విశేషాలివే..

-ఆరాంఘర్ - జూపార్క్ ఫ్లై ఓవర్ నగరంలో రెండో అతి పెద్ద ఫ్లైఓవర్. రాబోయే 20 ఏళ్ల ట్రాఫిక్ దృష్ట్యా ఫ్లై ఓవర్ నిర్మాణం.

- ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ.800 కోట్లు కాగా.. 280 మీటర్ల మేరలో 2 ర్యాంపులు ఉన్నాయి. (ఆరాంఘర్ వైపు 184 మీటర్లు, జూపార్క్ వైపు 95 మీటర్లు).

- ఆరు లేన్లతో ఇరువైపులా 3 లేన్లతో ఈ పైవంతెనను నిర్మించారు. ఫ్లైఓవర్ పొడవునా ఎల్ఈడీ లైటింగ్.

విలేకరులు కావలెను..
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?
మన క్రాంతి తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,
యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.
కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com
ఈమెయిల్: krtv.md@gmail.com

# నవోదయలో 'టీ'చకులు

మొదటి పేజీ తరువాయి

బాన్సువాడ,06 జనవరి(క్రాంతిన్యూస్ ): అనంతరం కర్ణాటకకు బదిలీ చేశారు. తా జాగా మరో ముగ్గురు ఉపాధ్యాయులు వేధిస్తున్నారని ఫిర్యాదు రావడంతో పోలీ సులు స్పందించారు. ముగ్గురు ఉపాధ్యాయులపై పోక్సో చట్టం కింద అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివకుమార్ వెల్లడించారు.

ఈ ఘటనపై స్పందించిన ఉన్నతాధికారులు నలుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఉదంతం తీవ్ర కలకలాన్ని రేపింది. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళనను కలిగించింది. ఇలాంటి ఘటనలు ఇటీవల ఎక్కువ కావడం తో అదే సమయంలో అటువంటి ఘటన చోటు చేసుకోవడంపై సర్వత్రా అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులే కీచకులుగా అవతారం ఎత్తి విద్యార్థినులను లైంగికంగా వేధించారు. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కించారు. పోక్సో కేసులో వివరాలు చెప్పలేమంటూ బాన్సువాడ డిఎస్పి చేసిన వ్యాఖ్యలు అనుమానాలకు తావిచ్చినట్లయింది.

ఎంతో పట్టుదలతో చదివి నవోదయ విద్యాలయంలో సీటు సాధించుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థినులు నవోదయ విద్యాలయంలో అడుగుపెడితే అక్కడ కొంత మంది కీచక ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం కలకలం రేపింది. గతంలో రెండు, మూడుసార్లు విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించడం, ఈ విషయం విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు చెప్పడం, తల్లిదండ్రులు వచ్చి ప్రశ్నించడంతో వైస్ ప్రిన్సిపల్ ఈ తతంగా బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఇదే ఆసరాగా తీసుకొని ఇటీవల మరోసారి విద్యార్థునుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంతో విద్యార్థినులు ఉపాధ్యాయుల పనితీరుపై తల్లిదండ్రులకు వివరించాగా చివరకు విద్యార్థినుల లైంగిక వేధింపుల వ్యవహారం పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఈ విషయంలో వైస్ ప్రిన్సిపల్‌పై కూడా కేసు నమోదు చేయాలంటూ విద్యార్థి సంఘాల నుంచి డిమాండ్ వస్తోంది. తమ పరిధిలోని పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై కఠినంగా శిక్షించవలసిన వైస్ ప్రిన్సిపల్ వారిని వెనకేసుకురావడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# తెలంగాణ

## తెలంగాణ ఓటర్ల సంఖ్య 3.35 కోట్లు.. సవరించిన జాబితా వెల్లడించిన ఈసీ

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): తెలంగాణకు సంబంధించి సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 1,66,41,489 మంది పురుష ఓటర్లు, 1,68,67,735 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. అదేవిధంగా మరో 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కూడా రాష్ట్రంలో ఉన్నారు.

ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న ఓటర్లు 5,45,026 మంది కాగా, 85 ఏళ్లు దాటిన వృద్ధ ఓటర్ల సంఖ్య 2,22,091 గా ఉన్నది. ఎన్ఆర్ఐ ఓటర్లు 3,591 మంది ఉన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇక రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాలకుగాను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా 7,65,982 మంది, భద్రాచలంలో అత్యల్పంగా 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

## ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ): కాగా, ఆదివారం సైతం అల్లు అర్జున్‌కు నోటీసులు ఇచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు రావొద్దని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఆయన ఆస్పత్రికి వస్తున్నారన్న సమాచారంతో నోటీసులిచ్చారు. బెయిల్ షరతులు పాటించాలని.. పరామర్శకు వస్తే తగు సూచనలు పాటించాలన్నారు. ఏదైనా జరిగితే ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

కాగా, ఈ నెల 4న పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ముందస్తు సమాచారం లేకుండా అల్లు అర్జున్ థియేటర్‌కు రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ఆయన్ను ఏ11గా చేర్చారు. అనంతరం అరెస్ట్ చేయగా.. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇటీవలే ఈ కేసుకు సంబంధించి నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. పోలీస్ విచారణకు సహకరించాలని.. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పీఎస్‌లో హాజరు కావాలని.. సాక్షులను ప్రభావితం చెయ్యొద్దంటూ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది

## మండల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

వెంకటాపూర్,06 జనవరి (క్రాంతి న్యూస్ ):మండల ప్రజల సమస్యల పరిష్కారం కొరకై విధులు నిర్వహిస్తానని, మండల అభివృద్ధి కొరకై ప్రజలు సహకరించాలని వెంకటాపూర్ మండల తాసిల్దారు గిరిబాబు అన్నారు. సోమవారం మండల నూతన తహసిల్దారుగా బాద్యతలు స్వీకరించారు. గతం లో వెంకటాపూర్ తాసిల్దారుగా పని చేసిన సదానందం ఇటీవల పదవి విరమణ పొందారు. కాగా, తాడ్వాయిలో ఎమ్మార్వో గా విధులు నిర్వర్తిస్తున్న గిరిబాబు బదిలీపై వెంకటాపూర్ వచ్చారు.అంతకుముందు రామప్ప కి చేరుకొని రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం ప్రజలు నేరుగా కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు. ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. విధి నిర్వహన లో భాగంగా అందరూ సాకరించాలని అయన కోరారు. అనంతరం కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు శాలువాలు, బొకేలు ఇచ్చి అభినందనలు తెలిపారు.




## జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్ లో పాలకుర్తి కేజీబీవీ విద్యార్థులు ఎంపిక



రామగుండం,06 జనవరి (క్రాంతి న్యూస్ ): పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలోని పాలకుర్తి మండల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల కు పలువురు విద్యార్థులు సోమగూడంలో జరిగిన ధృకెన్ కుంగ్, ఫు ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రాస్థాయి కరాటే టోర్నమెంట్లో పాలకుర్తి మండలం కేజీబీవీ కి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో గోల్డ్ మెడల్స్ 6,సిల్వర్ 6, బ్రోనజ్ 5సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు ఉత్తమ జాతీయ కుంగ్ ఫు అవార్డు గ్రహిత కే, సదానందం అభినందించారు. అనంతరం కేజీబీవీ స్కూల్ యాజమాన్యం ఇంచార్జి ఎస్ ఒ కవిత, ఎం ఈ ఓ విమల,సాహితి, భావన, సుమతి,పీటీ సుజాత మాట్లాడుతూ మెడల్స్ సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి టోర్నకి ఎంపిక అయ్యారని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ (కరేట్ )లో ప్రావీణ్యం పొందాలని పాఠశాల యాజమాన్యం, శ్రద్ధ తీసుకోవాలని మాస్టర్స్ రామ్ లక్ష్మన్ కోరారు.చదువుపూర్తి అయ్యాక ఉద్యోగంలో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చని వారు తెలిపారు.

## అధికారులు కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి .



గాజులరామారం సర్కిల్,06 జనవరి (క్రాంతి న్యూస్ ):ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించకూడదని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్. బుచ్చిరెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, మెట్కాని గూడ, దేవభూమి కాలనీలో నెలకొన్న సమస్యలపై ఆయా కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి కాంగ్రెస్ నాయకులు బుచ్చి రెడ్డి ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాలను అందజేశారు. ఆయా కాలనీలో నెలకొన్న దోమల బెడద, సానిటేషన్, సిసి రోడ్ల నిర్మాణాల గురించి డిసీకి వివరించారు. త్వరితగతిన కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సిసి రోడ్లు మంజూరు చేయాలని బుచ్చి రెడ్డి డిప్యూటీ కమిషనర్ ని కోరగా, దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్టెఫిన్గ్ టైటాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి,

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్.



వికారాబాద్,06 జనవరి (క్రాంతి న్యూస్ ): జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జనవరి 08 బుధవారం ఉదయము 10:30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్టెఫిన్గ్ టైటాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఐదు కంపినీలు 1) బిగ్ బాస్కెట్(బిగ్ బాస్కెట్ ) , 2)స్విగ్గ్య (స్విగ్గి ), 3)జిఫ్టో(జీప్టో ), 4) యురేకా ఫోర్బ్స(యూరిక ఫార్బస్ ), 5) డి మార్ట్(డీమార్ట్ ) ఈ ఐదు కంపినీలలో వేర్హౌస్ అసోసియేట్ , స్టోర్ ఎగ్జిక్యూటివ్ ,షిఫ్ట్ ఇంచార్జి క్యాషియర్ /సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి. వీటిలో సుమారు 200 లకు పైగా ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, విద్యా అర్హత కలిగి ఉండాలని అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ లో ఉన్నాయని తెలిపారు.ఈ ఐదు ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.షేక్ అబ్దుస్ సుభాన్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి జిల్లా ఉపాధి కల్పనా కేంద్రము వికారాబాదు.

## గోదావరిఖని అయ్యప్ప స్వాముల సర్వ సభ్య సమావేశం



రామగుండం,06 జనవరి (క్రాంతి న్యూస్ ):గోదావరి ఖని కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల సర్వసభ్య సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యుడు చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి మాట్లాడుతూ రాబోయే కుంభమేళా పూజా కార్యక్రమానికి ఐదుగురు సభ్యులతో కూడిన హడక్ కమిటీ నియామకం చేశామని పేర్కొన్నారు. ఈ కమిటీని పూర్తిస్థాయి అయ్యప్ప స్వాముల సమక్షంలో ఎన్నుకున్నాం అని తెలిపారు. ఈ హడక్ కమిటీలో గుమ్మడి కుమారస్వామి, అడ్డాల రామస్వామి, చల్లా రవీందర్ రెడ్డి, బేబీ శ్రీనివాస్, ఆవునూరి శంకర్ లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ గురుస్వామి హనుమంతరావు, ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ, మాజీ మేయర్ గురు స్వాములు కొంకటి లక్ష్మీనారాయణ, కౌటం బాబు, గట్టయ్య, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవకులు తుమ్మ సురేష్ కుమార్, వడ్డేపల్లి దినేష్, గంప శ్రీనివాస్, పరస రామస్వామి, తిరుపతి, జక్కుల నరహరి, పోరండ్ల ప్రవీణ్, డి.ఆర్ రాజమౌళి, కొమరవెల్లి రాకేష్, కలవల సతీష్, రామకృష్ణ, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంపూర్ణ మద్దతు...!



చిట్యాల,06 జనవరి (క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల అంబేద్కర్ చౌరస్తాలో బారసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడనిరాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే కక్షపూరిత ధోరణితో ఈరోజు రాష్ట్రంలో ఆ పార్టీ జిల్లా మండల కేంద్రాలలో ధర్నాలు చేయడం సిగ్గుచేటువని గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులను ఏనాడు పట్టించుకోకుండా ప్రజాక్షేత్రంలో ఓటమి చెందిన కూడా ఇక బుద్ధి రాలేదని రాష్ట్ర పరిస్థితి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తూ ప్రజలను రైతులకు మేలు చేసే దిశగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య గుండె రవీందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఎస్ సిసెల్ మండల నాయకులు పర్లపెల్లి కుమార్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ యూత్ నాయకులు కిరణ్ నాగరాజు శివ చిరంజీవి రాకేష్ సరిగమల సది పుల్ల సమ్మయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్



హైదరాబాద్,06 జనవరి (క్రాంతి న్యూస్ ): సోమవారం జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి , ఈ సందర్భంగా ఢిల్లీ లో జరగనున్న ఖో ఖో వరల్డ్ కప్ 2025 జనవరి 13 నుండి 19 తారీకులో జరిగే ఈ వేడుకలో సుమారు 600 మంది క్రీడాకారులు మొత్తం 24 దేశాల నుండి పాల్గొనున్నారు,ఇందిరా గాంధీ స్టేడియం కాంప్లెక్స్ లో అట్టహాసంగా జరగానున్న ఈ ఇంటర్నేషనల్ వేడుకకు ముఖ్యమంత్రి ని ఆహ్వానించించారు ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ,ఖో ఖో తెలంగాణ సెక్రటరీ కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొన్నారు

# సీఎం పదవి కావాలని ఎవరికీ కప్పు టీ కూడా ఇవ్వలేదు..


## కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

అమరావతి,06 జనవరి ( క్రాంతి న్యూస్) మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి కోసం తాను ఎలాంటి లాబీయింగ్ చేయలేదని వివరించారు. సోమవారం నాడు నెల్లూరులో పర్యటించిన కిరణ్‌కుమార్ రెడ్డి.. తనకు ముఖ్యమంత్రి పదవి కావాలని ఎవరినీ అడగలేదని తెలిపారు. సీఎం పదవి కోసం ఎవరికీ కనీసం కప్పు టీ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.



కానీ ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనేది ఆలోచించానని కిరణ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే అప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. ఏపీ అప్పులమయంగా మారిందని అన్నారు. అభివృద్ధిలో బాగా వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఏపీకి పోలవరం ఒక వరమని ఆయన పేర్కొన్నారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే అమరావతిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని.. ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వైఎస్ జగన్‌కు బీజేపీ సపోర్టు చేస్తుందని అనడం సరికాదని హితవుపలికారు. అది కోర్టుల్లో ఉన్న వ్యవహారమని.. సీఐడీ, ఈడీ కోర్టులకు సంబంధించినదని తెలిపారు ఏడాదిలోపే విచారణ పూర్తి కావాల్సి ఉన్నా ప్రజాస్వామ్యంలో ఉన్న లొసుగుల వల్ల జాప్యం జరుగుతుండొచ్చని అభిప్రాయపడ్డారు.



# ఆంధ్ర

# జనవరి 17న ఏపీ కేబినెట్ భేటీ..

అమరావతి,06 జనవరి (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం జనవరి 17న భేటీ కానుంది. జనవరి 17వ తేదీ ఉదయం 11 గంటలకు ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ఏపీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు విడుదల చేశారు. వెలగపూడి సచివాలయం మొదటి అంతస్తులో ఉదయం 11 గంటలకు ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశం ప్రారంభమవుతుందని విజయానంద్ ఉత్తర్వులో పేర్కొన్నారు. కేబినెట్ భేటీ నేపథ్యంలో తమ ప్రతిపాదనలను జనవరి 16వ తేదీలోగా పంపించాలని అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులకు సీఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు జనవరి 17న జరిగే ఏపీ కేబినెట్ భేటీలో ప్రధానంగా గీత కార్మికుల కులాలకు మద్యం షాపుల కేటాయింపు, మద్యం ధరలపై చర్చించనున్నట్లు తెలిసింది. అలాగే ఇతర కీలకాంశాలపైనా చర్చించనున్నట్లు సమాచారం. సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. జనవరి 18న చంద్రబాబు దావోస్ పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారు . దావోస్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య సదస్సులో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు దావోస్ పర్యటన గురించి కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. జనవరి రెండో తేదీ ఏపీ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో 14 కీలక అంశాలపై చర్చించి మంత్రిమండలి ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఏపీ ఎన్నికల సమయంలో గీత కార్మిక కులాలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. 10 శాతం మద్యం దుకాణాలను గీత కార్మిక కులాలకు కేటాయిస్తామని అప్పట్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇటీవలే అధికారులను కూడా చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలోని లిక్కర్ షాపుల్లో 10 శాతం అంటే 340 షాపులను గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, గౌండ్ల, గామల్ల, శ్రీశయన, కలాలీ, శెగిడి, యాత, సొండి వంటి గీత కార్మిక కులాలకు కేటాయించాలని ఎక్సైజ్ శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా చంద్రబాబు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంత్రిమండలి సమావేశంలో దీనిపై చర్చించి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం.

# ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఈసీ..

## మొత్తం ఓటర్లు ఎంతంటే..



అమరావతి,06 జనవరి ( క్రాంతి న్యూస్) ఏపీలో సవరించిన తుది ఓటర్ల జాబితాను ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం 2025 జనవరి 1వ తేదీ నాటికి ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,10,81,814 మంది పురుష ఓటర్లు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది.

అలాగే 66,690 మంది సర్వీస్ ఓటర్లు, 3400 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. ఇక రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.

ముసాయిదా ఓటర్ల జాబితాను గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ఏపీ ఎన్నికల సంఘం ప్రకటించింది. ముసాయిదా జాబితాపై అదే ఏడాది నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. వచ్చిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి సవరించిన తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది.

# కొత్త వైరస్ వ్యాప్తిపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..


## అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి,06 జనవరి ( క్రాంతి న్యూస్) దేశంలో హ్యూమన్ మెటా నిమో వైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. పొరుగున ఉన్న కర్ణాటకలో కేసులు నమోదైన నేపథ్యంలో ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. కొత్త వైరస్ వ్యాప్తిపై అధికారులతో చర్చించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్యారోగ్యశాఖ అధికారులతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇతర రాష్ట్రాలలో కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శ్వాసకోశ వ్యాధులు, ఇన్‌ఫ్లూయెంజా వంటి కేసుల విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అలాగే చిన్నపిల్లల వైద్యులు, మైక్రోబయాలజిస్టులు, శ్వాసకోశ వ్యాధుల నిపుణులతో టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టాస్క్ ఫోర్స్ నుంచి సలహాలు తీసుకోవాలని సూచించారు. ఐసీఎంఆర్ వైరాలజీ రెడీ చేయాలని అధికారులకు చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు వేల వరకూ టెస్టింగ్ కిట్లను తెప్పించుకోవాలని.. ఆదేశించారు. ఎన్95 మాస్కులు, పీపీఈ కిట్లు, ఔషధాల గురించి కూడా చంద్రబాబు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శానిటైజర్లు, ఔషధాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రులకు ఆక్సిజన్ సరఫరాపై మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు.

ఇక ప్రజలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు. చేతులను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా కనీసం 20 సెకన్లు సబ్బుతో క్లీన్ చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని.. పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

మరోవైపు హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి ఆందోళన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది 2001 నుంచి ఉనికిలో ఉందని.. ఏపీలో ఇప్పటిదాకా ఎలాంటి కేసులు రాలేదని వివరించారు. అలాగే రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో 20 పడకల ఐసోలేషన్ వార్డులు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని ముఖ్యమంత్రికి వైద్యారోగ్యశాఖ అధికారులు వివరించారు.



# ఏపీలో పొలిటికల్ రచ్చకు తెరలేపిన గేమ్ ఛేంజర్..

## ఎటు నుంచి ఎటు తిరిగింది?



అమరావతి,06 జనవరి ( క్రాంతి న్యూస్) రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పుడు పండుగ మూడ్ నడుస్తోంది. సంక్రాంతి పండుగ ఉత్సాహంలోకి జనం వెళ్లిపోయారు. ఇక సినిమా ప్రేక్షకులు అయితే పెద్ద పండుగకు వచ్చే పెద్ద సినిమాల గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంక్రాంతి పండగకు బాలకృష్ణ డాకు మహరాజ్, రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం లాంటి సినిమాలు ప్రేక్షకులను పలకరించబోతున్నాయి. అయితే బరిలో మూడు సినిమాలు ఉన్నప్పటికీ రాజకీయ రచ్చకు కారణమవుతున్న సినిమా మాత్రం గేమ్ ఛేంజర్ మాత్రమే..

గేమ్ ఛేంజర్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ నేతల మధ్య ఇప్పుడు మాటల మంటలకు కారణమవుతోంది. గేమ్ ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ఇటీవల రాజమండ్రిలో నిర్వహించారు. ఈ వేడుకకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శనివారం రాత్రి ఈ వేడుక జరగ్గా.. ఈ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన మణికంఠ, చరణ్ అనే ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో చనిపోయిన ఇద్దరు యువకులకు నిర్మాత దిల్ రాజు, పవన్ కళ్యాణ్ పరిహారం ప్రకటించారు.

రోడ్డు ప్రమాదంలో యువకులు చనిపోవడం బాధాకరమన్న పవన్ కళ్యాణ్.. వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. జనసేన పార్టీ తరుపున వారి కుటుంబాలకు ఐదు లక్షలు చొప్పున పరిహారం ప్రకటిస్తున్నట్లు ట్వీట్ చేశారు. ఇదే క్రమంలో గత వైసీపీ సర్కారుపై పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. కాకినాడ %-% రాజమహేంద్రవరం మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయిందని.. గత అయిదేళ్ళల్లో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పాడైపోయిన ఈ రోడ్డును ప్రస్తుతం బాగుచేస్తున్నామన్నారు. అయితే ఈ దశలో ఏడీబీ రోడ్డుపై ప్రమాదం జరిగి ఇద్దరు యువకులు చనిపోయారని తెలిసి ఆవేదనకు లోనయ్యానంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

కాకినాడ – రాజమహేంద్రవరం మధ్య ప్రయాణానికి ఏడీబీ రోడ్డు కీలకమైనదని.. గత వైసీపీ ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ, పునర్నిర్మాణం పనులను పట్టించుకోలేదని.. నిర్వహణ పనులు చేపట్టలేదని పవన్ విమర్శించారు. కనీసం విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఫలితంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టిందని.. ఈ దశలో ప్రమాదం బాధాకరమని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అలాగే ఇక నుంచి పిఠాపురం నియోజక వర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తానని పవన్ కళ్యాణ్ ట్వీ చేశారు.

ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ ట్వీట్‌కు మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి రోజా కౌంటర్ ఇచ్చారు. మానవత్వం మరిచి నిందలేస్తారా అని ప్రశ్నించారు. గేమ్ ఛేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వెళ్లిన ఇద్దరు అభిమానులు చనిపోవటం బాధాకరమన్న రోజా.. తన కోసం వచ్చిన ఇద్దరు అభిమానులు చనిపోయి మూడురోజులైనా పవన్ కళ్యాణ్ వారిని పరామర్శించకపోవటం అమానవీయం అన్నారు. తెలంగాణలో పుష్ప టీమ్ మానవత్వంతో వ్యవహరించలేదన్న పవన్ కళ్యాణ్.. ఇప్పుడు 3 రోజులైనా మరణించిన అభిమానుల ఇళ్లకు వెళ్లి ధైర్యం చెప్పకపోవడం దారుణమంటూ రోజా ట్వీట్ చేశారు.

“ ఆ యువకుల తల్లులు, కుటుంబాల కన్నీటి రోదన కనిపించడం లేదా..? పరామర్శించకపోగా వీరి మరణానికి గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు వెయ్యకపోవడం కారణం అంటూ చౌక బారు రాజకీయం చెయ్యడం తగునా? పవన్ కళ్యాణ్ గారు. 7 నెలలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నది మీ ప్రభుత్వ మే కదా? 7 నెలలుగా ఆ జిల్లాకు మంత్రిగా ఉన్నది మీరు కాదా? పవన్ కళ్యాణ్.. రోడ్డు వల్ల చనిపోతే వీరిద్దరి మరణానికి మీకు ఓట్లేసి గెలిపించినందుకు మీరు కారణం కాదా..? మీ గుండె మీద చెయ్యి వేసుకొని ఆత్మ విమర్శ చేసుకోండి!!” అంటూ రోజా ట్వీట్ చేశారు.

మరో మాజీ మంత్రి అంబటి రాంబాబు కూడా దీనిపై స్పందించారు. పుష్ప సినిమాకు ఏమో నీతులు, గేమ్ ఛేంజర్‌కు పాటించరా అంటూ అంబటి రాంబాబు ట్వీట్ చేశారు. దీంతో గేమ్ ఛేంజర్ వ్యవహారం కాస్తా ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకుంది. మరి జనసేన శ్రేణులు దీనికి ఎలా కౌంటరిస్తాయనేదీ చూడాలి మరి.



# శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్..

## ఈ నెల 11 నుంచి సంక్రాంతి బ్రహ్మోత్సవాలు..!

అమరావతి,06 జనవరి ( క్రాంతి న్యూస్) ఆదిదంపతులు కొలువైన శ్రీగిరి క్షేత్రంలో ఈ నెల 11న మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మొదలవనున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడురోజుల పాటు జరుగనుండగా.. ఈ నెల 17వ తేదీతో ఉత్సవాలు ముగుస్తాయి. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో ఏటా రెండుసార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు జరుగనుండగా.. మహాశివరాత్రి సమయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఈ నెల 11న ఉదయం 8.45 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమంలో ఉత్సవాలకు శ్రీకారం చుడుతారు. అనంతరం లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ అర్చకులు బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. ఆ తర్వాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు గణపతిపూజ నిర్వహిస్తారు.

అనంతరం వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహవాచనం జరుగుతుంది. ఆ తర్వాత చండీశ్వరుడికి విశేష పూజలు జరుగుతాయి. ఈ క్రతువు ముగిసాక కంకణధారణ, రుత్విగ్వరణం, అఖండదీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, మండపారాధనలు, కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానములు, పారాయణలు నిర్వహిస్తారు. ఇక సాయంత్రం 5.30 గంటల నుంచి అంకురారోపణ, అగ్నిప్రతిష్టపాన కార్యక్రమాలు, సాయంత్రం 7 గంటల నుంచి ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ క్రతువులు జరుగుతాయి. ముక్కోటి దేవతలను, సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ధ్వజారోహణ కార్యక్రమం జరిపిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, రుద్రహోమం, చండీహోమం, నిత్యహవనాలు కార్యక్రమాలు చేయనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో రెండోరోజైన 12 నుంచి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార వాహనసేవలు జరుగుతాయి. 14న సంక్రాంతి రోజున కల్యాణం, 16న ఉదయం యాగపూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, సాయంత్రం సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతాయి. చివరిరోజైన 17న పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల సందర్భంగా 11 నుంచి 17 మధ్య ఆర్జిత, ప్రత్యక్ష, పరోక్ష సేవలను రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, గణపతి హోమం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, స్వామిఅమ్మవార్ల కల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ఏకాంతసేవలను నిలిపివేశారు.

### వాహనసేవలు ఇలా..

12న ఉత్సవాలకు అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలుంటాయి.

13న కైలాస వాహనసేవపై భ్రమరాంబ అమ్మవారితో కలిసి మల్లికార్జునుడు విహరిస్తారు.

14న నందివాహనసేవ, బ్రహ్మోత్సవ కల్యాణం ఉంటుంది

15న పూర్ణాహుతి, త్రిశూలస్నానం, సదస్యం, నాగవల్లి, ధ్వజావరోహణ

17న అశ్వవాహన సేవ (ఆలయ ఉత్సవం) పుష్పోత్సవం, శయనోత్సవం ఉంటాయి.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభించిన ప్రధాని మోదీ!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ ,06 జనవరి ( క్రాంతి న్యూస్ ):

ప్రయాణికులు ఈ స్టేషన్ కు చేరుకునేందుకు ఎంఎంటీఎస్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కిషన్ రెడ్డిలు చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నేరుగా పాల్గొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం కావడంతో సోమవారం నుంచి ఈ రైల్వే టెర్మినల్ లో సేవలు అందుబాటులోకి రాబోతున్నాయి.

విమానాశ్రయం తరహాలో రూ.428 కోట్ల రూపాయలతో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను అత్యద్భుతంగా నిర్మించారు. ఈ రైల్వే టెర్మినల్ నుంచి 13జతల రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ఈ టెర్మినల్ అందుబాటులోకి రావడంతో ఇక్కడి నుంచి మరో 12 జతల రైళ్ళను నడిపించేందుకు కూడా రైల్వేశాఖ సన్నద్ధమవుతోంది. ఢిల్లీ, చెన్నై ,విశాఖపట్నం, కోల్ కత్తా రూట్లలో వెళ్లే రైళ్లను చర్లపల్లి మీదుగా నడిపించనున్నట్టు ఇప్పటికే అధికారులు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను పెంచడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ రైల్వే టెర్మినల్ ను అత్యద్భుతంగా నిర్మించగా నేడు ప్రధాని ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ ను నెరవేరుస్తూ ఈనాడు ప్రారంభమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సదుపాయాలతో పాటు మౌలిక వసతులను కల్పిస్తుంది.

**తెలంగాణ ప్రగతిలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ అత్యంత కీలకం: ప్రధాని మోదీ**

ఓఆర్ఆర్‌కు అత్యంత సమీపంలో చర్లపల్లి ఉందని, తెలంగాణ ప్రగతిలో ఇది అత్యంత కీలకంగా మారబోతోందని, సోలార్ స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేశారని మోదీ వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా.. చర్లపల్లి లాంటి స్టేషన్లు ఎంతో అవసరమని, 2014లో కేవలం 5 నగరాల్లోనే మెట్రో ఉందని, పదేళ్లలో 21 నగరాలకు మెట్రో విస్తరించిందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు

**తెలంగాణా రాష్ట్రానికి వర ప్రదాయిని చర్లపల్లి రైల్వేటెర్మినల్: కిషన్ రెడ్డి**

ఈ కార్యక్రమంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్ తెలంగాణ రాష్ట్రానికి వరప్రసాదం అని, ప్రజా రవాణా, వస్తు రవాణాకు ఈ టెర్మినకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మనదేశంలో1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కోసం 720 కోట్లు, నాంపల్లి రైల్వే స్టేషన్ కోసం 350 కోట్లు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు.. తెలంగాణా రైల్వేపై కేంద్రం ఫోకస్ ఇలా అమృత్ భారత్ కింద రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వంద శాతం రైల్వే విద్యుదీకరణ పూర్తయిందని ,రైల్వే ప్రమాదాల నివారణకు , కవచ్ పథకం అమలుచేస్తున్నామని, ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా లింగం పల్లి, వికారాబాద్, వాడి స్టేషన్లలో ముందు అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

**ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత - కేంద్ర మంత్రి బండి సంజయ్**

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నేరుగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు...చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవం లో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం, సహకారంతో వివిధ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారం అందించు కోవాలని సూచించారు. ఇప్పటిదాకా 32 వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల కోసం అందించిందని చెప్పారు.

**జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం లక్షల కోట్ల నిధులు**

రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కూడా కేంద్ర నిధులు లక్షా ఇరవై కోట్ల నిధులు వెచ్చించామని, కాజీపేట రైల్వే మ్యాన్యుఫాక్చర్ యూనిట్ వేగంగా నిర్మాణం అవుతోందన్నారు. యాదగిరి గుట్ట దాకా ఎంఎంటీఎస్ పొడిగింపునకు స్థల సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణా ప్రగతికి కేంద్రం బాటలు వేస్తుందని, కీలక ప్రాజెక్ట్ లను ఇచ్చి తెలంగాణా నెత్తిన పాలు పోసిందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**చర్లపల్లి నుండి నడిచే రైళ్లు**

1. చెన్నై సెంట్రల్- హైదరాబాద్- చెన్నై సెంట్రల్ (12603/12604) సూపర్ ఫాస్ట్ ను మార్చి 7వ తేదీ నుంచి చర్లపల్లికి మార్చారు. ఇకనుంచి ఆ రైలు చర్లపల్లి నుంచి ప్రారంభమవుతుంది. చెన్నై నుంచి వచ్చేటప్పుడు చర్లపల్లి వరకే వస్తుంది.

2. మార్చి 12వ తేదీ నుంచి గోరఖ్‌పూర్- సికింద్రాబాద్- గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (12589/12590) కూడా సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి మార్చారు.

3. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరే మూడు రైళ్లకు చర్లపల్లి టెర్మినల్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. జనవరి 7వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమలు కానుంది.

4. సికింద్రాబాద్-సిర్పూర్‌కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (12757) ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరుతుంది. 8.32కి చర్లపల్లికి చేరుకుంటుంది. ఒక నిముషం హాల్టింగ్ తర్వాత బయలుదేరుతుంది. అలాగే సిర్పూర్‌కాగజ్‌నగర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12757) చర్లపల్లికి రాత్రి 7.02 గంటలకు చేరుకొని ఒక నిముషం తర్వాత సికింద్రాబాద్ కు బయలుదేరుతుంది. 5. గుంటూరు-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (17201) ఇంటర్ సిటీ మధ్యాహ్నం 12.41కి, సికింద్రాబాద్-గుంటూరు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ (17202) మధ్యాహ్నం 12.50కి చర్లపల్లిలో ఆగి ఒక నిముషం తర్వాత బయలుదేరతాయి.

6. సికింద్రాబాద్-సిర్పూర్‌కాగజ్‌నగర్ (17233) మధ్యాహ్నం 3.47కి, సిర్పూర్‌కాగజ్‌నగర్-సికింద్రాబాద్ (17234) ఉదయం 9.20కి చర్లపల్లిలో ఒక నిముషం ఆగి బయలుదేరతాయి.

సంక్రాంతి రద్దీని తట్టుకునేందుకు నడుపుతున్న ప్రత్యేక రైళ్లను కూడా చర్లపల్లి నుంచే నడుపుతున్నారు. భవిష్యత్తులో షాలిమార్, హౌరా, సంత్రాగచ్చి, న్యూఢిల్లీ తదితర దూర ప్రాంతాలకు నడిచే రైళ్లను కూడా చర్లపల్లి నుంచి ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆర్మీ వాహనాన్ని పేల్చివేసిన మావోయిస్టులు,

## 9 మంది జవాన్లు మృతి

మావోయిస్టులు ఏర్పాటు చేసిన బాంబు పేలడంతో విషాదం నెలకొంది. ఛత్తీస్‌గడ్‌లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన మందుపాతర ( Chhattisgarh Blast ) పేలడంతో 9 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు జవాన్లు గాయపడగా, వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది వాహనంలో వెళ్తుండే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలింది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో 15 మంది వరకు ఆర్మీ సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో దేశం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కి పడింది.

### కూంబింగ్ చేస్తున్నారని కక్ష కట్టి వాహనం పేల్చివేసిన మావోయిస్టులు

బస్తర్ ఐజీ ప్రమాదంపై స్పందించారు. భద్రతా బలగాల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని బాంబు దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దంతేవాడ, నారాయణపూర్, బీజాపూర్ లలో పోలీసులతో కలిసి భద్రతా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. కొన్ని రోజులు ఆ ప్రాంతాల్లో కూంబింగ్ తరువాత తిరిగొస్తున్న సమయంలో జవాన్ల వాహనాన్ని మావోయిస్టులు పేల్చివేయడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుందని బస్తర్ ఐజీ తెలిపారు.

### కొన్నేళ్ల నుంచి మావోయిస్టుల ఏరివేతకు చర్యలు

గత కొన్నేళ్లుగా ఛత్తీస్ గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత జరుగుతోంది. దీంతో గత ఏడాది 200 మందికి పైగా మావోయిస్టులు ఎన్ కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. ఆపరేషన్ కగార్ వల్ల తమకు తీవ్ర నష్టం జరుగుతోందని కన్నెర్ర చేశారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు టార్గెట్ గా మందుపాతర ఏర్పాటు చేసి వాహనాన్ని పేల్చివేశారు. దాంతో అక్కడ భారీ గుంత ఏర్పడింది. భద్రతా సిబ్బంది మృతదేహాలు ముక్కలుగా పడటంతో ఆ ప్రాంతం భయానక వాతావరణాన్ని తలపించింది.

### డీఆర్‌జీ జవాన్ల వాహనం లక్ష్యంగా పేలిన మందుపాతర

'గత మూడు రోజులుగా మావోయిస్టులు, నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ జరుగుతోంది. ఈ క్రమంలో దంతేవాడ, నారాయణపూర్, బీజాపూర్ ప్రాంతాల్లో కూంబింగ్ కు వెళ్తొస్తున్న డీఆర్‌జీ జవాన్ల వాహనాన్ని నక్సలైట్లు పేల్చివేశారు. బీజాపూర్ లోని అంబేలి ఏరియాలో ఈ ఘటన జరిగింది. ఇందులో 8 మంది డీఆర్‌జీ జవాన్లు, ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను రికవరీ చేస్తున్నాం. ఈ దాడి జరిగి భద్రతా సిబ్బంది చనిపోవడం దురదృష్ణకరం' అని బస్తర్ ఐజీ పి సుందర్ రాజ్ అన్నారు.

# ప్రత్యేక ఓటర్ నమోదు 2025 లో భాగంగా తుది ఓటరు జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి,ప్రతీక్ జైన్.



వికారాబాద్,06 జనవరి(క్రాంతి న్యూస్ ):సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తుది ఓటరు ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తుది ఓటర్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు నమోదు తుది జాబితాలో మొత్తం 10 లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యాయన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తుది ఓటర్ ముసాయిదా జాబితాలో 10,00,032 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,92,613 మంది పురుషులు, 5,07,644 మంది స్త్రీల ఓటర్లతో పాటు 45 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,71,060 మంది ఓటర్లకు గాను 1,35,522 మంది పురుషులు, 1,35,528 మంది స్త్రీలు, 10 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు.



వికారాబాద్ నియోజకవర్గంలో 2,34,933 మంది ఓటర్లు నమోదు కాగా 1,16,388 మంది పురుషులు, 1,18,524 మంది స్త్రీలు, 21 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,47,783 ఉండగా 1,19,824 మంది పురుషులు 1,27,952 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,526 మంది ఓటర్లలో 1,20,879 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,25,640 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 7 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 549 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పరిగి లో 247, వికారాబాద్ 79, తాండూర్ 53, కొడంగల్ లల్లో 170 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి సీఎం రేవంత్ వినతుల వెల్లువ!

భారతదేశ అభివృద్ధికి రైల్వేల అభివృద్ధి చాలా కీలకమని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ లాంటి రాష్ట్రాల అభివృద్ధి కూడా రైల్వేల అభివృద్ధిపైనే ఆధారపడి ఉందన్నారు.

హైదరాబాద్‌లోని చర్లపల్లిలో కొత్త టెర్మినల్, స్టేషన్‌ను పూర్తి చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఇక ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, డైరెక్ట్ రైల్వే నిర్మాణానికి కేంద్రం సహకరించాలని కోరుతున్నామని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

### మీరు సహకరిస్తే తెలంగాణా ప్రగతి

తెలంగాణలో 370 కిలోమీటర్ల మేర రీజనల్ రింగ్ రోడ్ ను నిర్మించబోతున్నామని, కేంద్ర సహకారం అవసరం అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ నిర్మాణంలో కేంద్రం పూర్తిగా సహకరించాలని కోరుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్న రేవంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 కు పూర్తి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

### మీ లక్ష్యానికి మా సంకల్పం ఉపయోగపడుతుంది

వికారాబాద్ నుంచి కృష్ణా రైలు మార్గాన్ని, కల్వకుర్తి నుంచి మాచర్ల మధ్య కొత్త రైల్వే లైన్లు, డోర్నకల్ నుంచి రెండు లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ జిడిపి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించామని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణా రాష్ట్రానికి మెట్రో, కొత్త రైల్వే లైన్లు, నేషనల్ హైవే, గ్రీన్ ఫీల్డ్ హైవేల నిర్మాణానికి కేంద్రం సహకరిస్తే తెలంగాణా ప్రగతి పథంలో పరుగులు పెడుతుందని ఆయన అన్నారు.

# తీరు మారని బిజెపి నేత..

## మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు

## కంటతడిపెట్టిన ఢిల్లీ సీఎం అతిషి

అధికారంలో ఉన్న నాయకులు ఏదీ మాట్లాడినా చెల్లుతుందని అనుకుంటారు. వేదికలెక్కి, మైకు చేతబట్టి విచక్షణ లేకుండా ప్రవర్తిస్తుంటారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన నాయకులు నీచ వ్యాఖ్యలు చేస్తుంటారు. అయినా వారిని పెద్దలు దండించరు. వారి నోటిని కట్టడి చేసే ప్రయత్నం చేయరు. ఇలాంటి నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే మరొకరు మాట్లాడడానికి భయపడతారు.

ఢిల్లీ ఎన్నికలు 2025కి ముందు భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదాలకు దారితీశాయి. దక్షిణ ఢిల్లీ నుంచి మాజీ లోక్‌సభ సభ్యుడు (ఎంపీ) బిదురి ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ బుగ్గల వలే కల్కాజీ రహదారిని నిర్మిస్తానని బిధూరి తెలిపారు. అనంతరం ఆయన వ్యాఖ్యలపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవడంతో తాను చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తూ వెనక్కి తీసుకున్నారు. అయినా బుద్ధి రాలేదు.

తాజాగా ఆదివారం రోహిణిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఏకంగా తన తండ్రినే మార్చేశారని రమేష్ బిదూరీ వ్యాఖ్యానించారు. అతిషి తన పేరు చివరలో గతంలో మార్లినా అని రాసుకునే వారని, ఇప్పుడు మార్లినా స్థానంలో సింగ్ వచ్చి చేరిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ నేతల సంస్కృతి అని దెప్పిపొడిచారు. 2018లో అతిషి తన ఇంటిపేరును మార్లెనా నుండి సింగ్‌గా మార్చడాన్ని బిధురి ప్రస్తావించారు. రమేష్ బిదూరీ వ్యాఖ్యలు తనను తీవ్ర ఆవేదనకు గురిచేశాయని అతిషీ కంటతడిపెట్టారు. బిధూరి వ్యాఖ్యలపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బీజేపీ నాయకులు 'సిగ్గులేనితనం' హద్దులు దాటుతున్నారని ఆరోపించారు.



# సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారంశ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి డిస్టిక్ బ్యూరో,06 జనవరి(క్రాంతి న్యూస్ ):కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బోర్ల గ్రామానికి చెందిన లబ్ధిదారు చింత కిందికళ్యాణి కు మంజూరైన 26000వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కును తెలంగాణ రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నేర్రె నరసింహులు, బాన్సువాడ రెడ్ క్రాస్, సొసైటీచైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి, బోర్లం నాయకులు రాజేశ్వర్ గౌడ్, గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, బేగరి డాక్టర్ సాయిలు, కాపర్తి భరత్ సేట్, మన్నె రమేష్,మన్నె నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు

# రుద్రంపూర్ లోని ప్రగతి వనం పార్క్ ను సందర్శించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,06 జనవరి(క్రాంతి న్యూస్ ): రుద్రంపూర్ లోని ప్రగతివనం పార్క్ మరియు చెరువును, బతుకమ్మను నిమజ్జనం చేయు ఘాట్ ను అలాగే నూతనంగా నిర్మించిన ట్యాంకుబండ్ ను అలాగే ఆర్చ్ నిర్మాణం కొరకు స్థలమును అలాగే పార్కును సందర్శించడానికి వచ్చిన వీక్షకుల వాహనాలను పార్కింగ్ చేయి స్థలాలను పెంచాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే చెరువులో బోటింగ్ కు కావలసిన పనులను పూర్తి చేయాలని ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ కి ఆదేశించారు.ప్రగతి వనం పార్క్ ను ఇంకా నూతనంగా ఆధునికరించాలని అందుకు అవసరమైన వసతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి మరియు ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, జీకే ఓ సి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ మధుకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాసరావు, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుతరామయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి

# అరటి పండ్లు ఎక్కువగా తింటున్నారా..?



క్రాంతి న్యూస్ : అరటి పండు.. చాలా మంది ఇష్టంగా తినే ఫ్రూట్. అరటి పండు రుచి తియ్యగా ఉంటుంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అరటి పండును ఆస్వాదిస్తారు. అరటి పండుతో జ్యూస్, స్మూతీలు, స్వీట్స్, షేక్స్ వంటివి తయారు చేస్తారు. అరటి పండులో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని పోషకాల పవర్ హౌస్ అంటారు. ఈ పండులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. కాబట్టి రోజు బ్రేక్ ఫాస్ట్ తర్వాత దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు మీ శరీరానికి అందుతాయి. ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అరటి పండ్లు ఎక్కువగా తింటే ఆరోగ్యానికి ముప్పు అంటున్నారు నిపుణులు.

**అరటి పండుతో ఆరోగ్య ప్రయోజనాలు..**

అరటి పండులో పోషకాలు అధికంగా ఉన్నాయి. ఇందులో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. ఇది అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అలాగే అరటిలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. రోజు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండు ఎనర్జీ బూస్టర్‌లా పనిచేస్తుంది.

అరటిపండు అనేది పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాల గని. జీర్ణశక్తిని బలోపేతం చేయడం, బరువు తగ్గడం, బరువు పెరగడం, బలమైన ఎముకలు, శక్తి స్థాయిలను పెంచడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడం, రక్తంలో చక్కెరను నియంత్రించడం వంటి అనేక ప్రయోజనాలను అరటిపండు అందిస్తుంది. అయితే, ఎక్కువగా తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**గుండె, కిడ్నీలపై ఒత్తిడి..**

ఆరోగ్యానికి మంచిదని అరటి పండ్లు ఎక్కువగా తింటే ముప్పు తప్పదంటున్నారు ఎక్స్‌పర్ట్స్. అరటి పండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అరటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయిలు ఎక్కువ అవుతాయి. దీంతో.. గుండె, మూత్రపిండాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో.. గుండె, కిడ్నీల సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అందుకే అరటి పండ్లను ఎక్కువగా తినకూడదు.

**జీర్ణ సమస్యలు..**

అరటి పండులో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా జీర్ణ సమస్యలు ఉన్నవారికి అరటి పండు మేలు చేస్తుంది. అయితే, మితంగా తినాలి. అంతేకానీ, రోజుకు ఎక్కువ అరటి పండ్లు తింటే.. కడుపులో గడిబిడి జరిగే అవకాశం ఉంది. దీంతో, కడుపు ఉబ్బరం, విరేచనాలు, కడుపు నొప్పి, వాపు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**నరాల సమస్యలు..**

అరటి పండులో విటమిన్ బి6 ఉంటుంది. దీంతో.. అరటి పండును ఎక్కువగా తినడం వల్ల శరీరానికి విటమిన్ బి6 అందుతుంది. అయితే, విటమిన్ బి6 ఎక్కువైతే.. నరాలకు ముప్పు కలగవచ్చు. నరాల బలహీనత, తిమ్మిరి వంటి సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

**బరువు పెరిగే ప్రమాదం..**

అరటి పండులో సహజ చక్కెర, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారు అరటి పండ్లను ఎక్కువగా తినకూడదు. అరటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల బరువు మరింత పెరిగే ప్రమాదముంది. వ్యాయామం చేసేవారు రోజుకు ఒకటి అరటి పండు తినాలి.

**డయాబెటిస్..**

అరటి పండ్లలో సహజ తీపి, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. దీంతో, డయాబెటిస్ సమస్యతో బాధపడేవారు అరటి పండ్లు ఎక్కువగా తినకూడదు. అరటి పండ్లు ఎక్కువగా తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదముంది. అందుకే షుగర్ వ్యాధితో బాధపడేవారు అరటి పండ్లను ఎక్కువగా తినకూడదు. మితంగా తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**రోజుకు ఎన్ని అరటి పండ్లు తినాలి..?**

శరీరానికి తగిన మోతాదులో పోషకాలు, ప్రయోజనాలు అందాలంటే అరటి పండ్లు రోజు ఒకటి లేదా రెండు తింటే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకానీ, ఎక్కువగా తింటే ఆరోగ్యానికి ముప్పు తప్పదంటున్నారు. ఏదైనా సరే తక్కువ మోతాదులో ఉంటే శరీరానికి మంచిది. రుచిగా ఉన్నాయని, ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎక్కువ తింటే అనారోగ్య సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

# టీ వీటితో మాత్రం తీసుకోకండి



క్రాంతి న్యూస్ : టీ అనేది చాలా మందికి ఫేవరేట్ డ్రింక్. టీ తాగకపోతే ఏం తోచదు కొంతమందికి. అలాంటి టీలో నంచుకోవడానికి ఏదైనా ఉండాలని మరికొంతమంది ఇష్టపడతారు. అందుకే, రకరకాల స్నాక్స్‌తో టీని మహా ఎంజాయ్ చేస్తారు. అయితే, టీతో సరైన ఫుడ్స్‌ని మాత్రమే తీసుకోవాలని, లేదంటే చాలా సమస్యలొస్తాయని నిపుణులు చెబుతున్నారు. కొన్నింటినీ ఎంజాయ్ చేయొచ్చు. కానీ, కొన్ని ఫుడ్స్ టీతో అస్సలు కలిపి తీసుకోవద్దని చెబుతున్నారు. మరి ఆ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.

**ఐరన్ రిచ్ ఫుడ్స్..**

టీలో టానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. మనం ఐరన్ ఫుడ్స్‌ని తీసుకుంటూ టీ తాగితే .. అవి బాడీలోకి ఐరన్‌ని అబ్జార్బ్ చేసుకోకుండా చేస్తాయి. దీంతో ఈ రెండింటి కాంబినేషన్ అస్సలు మంచిది కాదని చెప్పొచ్చు.

**పచ్చి కూరగాయలు, పండ్లు..**

పచ్చి కూరగాయలు, పండ్లు తినడం మామూలు సమయాల్లో మంచిదే. అయితే, టీతో పాటు పచ్చి కూరగాయలు, పండ్లు అసలు తినకూడదు. దీని వల్ల అజీర్ణం వంటి సమస్యలొస్తాయి. కొంతమందికి డయేరియా కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రెండింటి కాంబినేషన్ కూడా మంచిది కాదు.

**షుగరీ ఫుడ్స్..**

కేక్స్, పేస్ట్రీస్ ఇతర షుగరీ ఫుడ్స్ కూడా టీతో తీసుకోవడం అంత మంచిది కాదు. దీని వల్ల ఎక్కువగా కార్బోహైడ్రేట్స్ కడుపులోకి వెళ్తాయి. దీంతో బరువు పెరుగుతారు. కడుపులో ఉబ్బరంగా అనిపిస్తుంది.

**ఆయిలీ ఫుడ్స్..**

ఆయిల్ ఫుడ్స్ ముఖ్యంగా ఫ్రైడ్ చికెన్, ఫ్రైస్ అన్నీ కూడా నోటి ప్యాలెట్‌కి అంటుకుపోతాయి. దీంతో టీ తాగినప్పుడు రుచి మారుతుంది. అంతేకాకుండా, టీతో పాటు ఈ ఆయిలీ ఫుడ్స్ తీసుకున్నప్పుడు కడుపునొప్పి, మలబద్దకంతో సహా జీర్ణ సమస్యల్ని కలిగిస్తాయి. దీంతో పాటు.. కొంతమంది టీ తాగుతూ స్పైసీ ఫుడ్స్‌ని ఎంజాయ్ చేస్తారు. కానీ, ఈ కాంబినేషన్ కూడా కడుపుకి అస్సలు మంచిది కాదు. దీని వల్ల కూడా సమస్యలొస్తాయి.

**డార్క్ చాక్లెట్..**

డార్క్ చాక్లెట్‌లోని రిచ్ టేస్ట్ టీలోని చిన్న చిన్న పోషకాలను డామినేట్ చేస్తుంది. దీంతో టీ రుచి మారుతుంది. టీ తాగినా కూడా అంతగా రుచిగా అనిపించదు.

**సిట్రస్ ఫ్రూట్స్..**

సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి మంచివి. కానీ, వీటిని టీతో కలిపి తీసుకోవడం అంతమంచిది కాదు. ఎందుకంటే టీలోని టానిన్స్.. సిట్రస్ ఫ్రూట్స్‌లోని అసిడిటీతో క్లాష్ అవుతాయి. దీంతో ఇది మెటాలిక్ టేస్ట్ రావడం, చేదుగా అనిపించడం జరుగుతుంది. ఈ అసిడిటీ కారణంగా కడుపు సమస్యలు కూడా వస్తాయి. అందుకే, నారింజ, నిమ్మకాయల వంటి ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి. దీంతో కడుపునొప్పి, పేగు సమస్యలు రావు. అయితే, ఒకటి గుర్తుపెట్టుకోండి. మీరు టీతో ఏదైనా ఫుడ్ లేదా స్నాక్ తీసుకున్న తర్వాత కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలొస్తే ఆ కాంబినేషన్ మంచిది కాదని, లేదా అది మీకు సెట్ కావట్లేదని గుర్తుపెట్టుకోండి. ఇలాంటి కాంబినేషన్‌ని ఎంత వీలైతే అంతగా అవాయిడ్ చేయండి. దీంతో మీకు ఎలాంటి సమస్యలు రావు.

# గంభీర్ కోచింగ్ వర్కవుట్ కాదా..? టీమిండియా భవితవ్యం ఏంటీ..?

స్పోర్ట్స్ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ): ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో టీమిండియా పాలైంది. ఆ తర్వాత భారత జట్టు ఆటతీరు, హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు సహాయక సిబ్బంది పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ సహా పలువురు మాజీలు టీమిండియా ప్లేయర్లతో సహా కోచింగ్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పిస్తున్నారు. హెడ్‌కోచ్‌గా గంభీర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి టీమిండియా ప్రదర్శన అధ్వాన్నంగా తయారైంది. ఈ క్రమంలో పలువురు మాజీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సిరీస్‌లలో ఓడిపోతూ టీమిండియా చెత్త రికార్డులను సృష్టిస్తున్నది. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దాదాపు పదేళ్ల తర్వాత టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో టీమిండియాకు హెడ్‌కోచ్‌గా గంభీర్ సరిపోడని పలువురు అభిమానులు పేర్కొంటున్నారు.



ప్రపంచకప్ గెలిచిన జట్టేనా..?

టీమిండియా వరుస ఓటముల నేపథ్యంలో పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గతేడాది జూన్‌లో టీ20 ప్రపంచకప్‌ను భారత్ గెలిచింది. మెగా కప్ గెలిచిన నాటి నుంచి టీమిండియా పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ప్రపంచకప్ విజయం తర్వాత హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత బీసీసీఐ హెడ్ కోచ్‌గా గంభీర్‌ను నియమించింది. టీమిండియాను అద్భుతంగా తీర్చిదిద్దుతాడని.. దాంతో మరింత దూకుడుగా ఆడుతుందని అందరూ భావించారు. గంభీర్ నాయకత్వంలో ఐపీఎల్‌లో నైట్‌రైడర్స్ విజేతగా నిలిచింది. ఆ తర్వాత బీసీసీఐ జులైలో టీమిండియా హెడ్‌కోచ్‌గా గంభీర్‌కు బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత నుంచి టీమిండియా అనూహ్యంగా ఓటమి పాలవుతూ వస్తున్నది. గంభీర్ కోచింగ్ నేతృత్వంలో టీమిండియా టీ20 సిరీస్, వన్డే సిరీస్, మూడు టెస్ట్ సిరీస్‌లు ఆడింది. టీ20లో విజయం సాధించిన టీమిండియా.. వన్డే, టెస్టుల్లో మాత్రం వరుసగా ఓటములను చవిచూసింది.

స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్..

స్వదేశంలో 12 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 0–3 తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలోనూ పదేళ్ల తర్వాత బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఓటమిపాలైంది. గంభీర్ సారథ్యంలో టీమిండియా ఐదు సిరీస్‌లో పాల్గొనగా.. రెండింట గెలిచి.. మూడింట్లో ఓటమిపాలైంది. మొత్తం 16 మ్యాచుల్లో ఆరింట విజయం సాధించి.. ఎనిమిది మ్యాచులు ఓడిపోయింది. ఒక మ్యాచ్ టై కాగా.. మరో టెస్టు డ్రాగా ముగిసింది. ఈ 16 మ్యాచ్‌ల్లో పది టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచులున్నాయి. పది టెస్టుల్లో భారత్ మూడు విజయాలు సాధించగా.. ఆరు మ్యాచ్‌లలో ఓడిపోయింది. మరొకటి డ్రాగా ముగిసింది. గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మూడు టీ20 మ్యాచుల్లో విజయం సాధించగా.. మూడు వన్డేల్లో రెండింట ఓడిపోగా.. ఒకటి టై అయ్యింది.

27 సంవత్సరాల తర్వాత వన్డే సిరీస్..

గంభీర్ పదవీకాలం శ్రీలంక పర్యటన నుంచి మొదలైంది. మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంక 2–0 తేడాతో టీమిండియాను ఓడించింది. శ్రీలంక కొత్త కెప్టెన్ చరిత్ అస్లాంక సారథ్యంలో.. తాత్కాలిక కోచ్ సనత్ జయసూర్య పర్యవేక్షణలో టీమిండియాతో శ్రీలంక తలపడింది. మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంక 2–0తో భారత్‌ను ఓడించింది. తొలి వన్డే టైగా ముగిసింది. శ్రీలంక చివరిసారిగా 1997లో భారత్‌పై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఆ సమయంలో అర్జున రణతుంగ నేతృత్వంలోని శ్రీలంక జట్టు.. సచిన్ టెండూల్కర్ నేతృత్వంలోని భారత జట్టును 3–0తో ఓడించి క్లీన్ స్వీప్ చేసింది. అప్పటి నుంచి భారతదేశం–శ్రీలంక మధ్య 11 వన్డే సరీస్‌లు జరిగాయి. ఆయా సిరీస్‌లన్నింటిని టీమిండియా గెలిచింది. మళ్లీ 27 సంవత్సరల తర్వాత శ్రీలంకతో వన్డేల్లో భారత జట్టు ఓటమి చవిచూసింది. ఇక మూడు మ్యాచుల్లోనూ టీమిండియా ఆలౌట్ కావడం విశేషం. సిరీస్‌లో టీమిండియా 30 వికెట్లు కోల్పోగా.. ఇందులో 27 స్పిన్నర్లే తీయడం గమనార్హం. వన్డే సిరీస్‌లో స్పిన్ బౌలింగ్‌పై అత్యధిక వికెట్లు కోల్పోయిన తొలి జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది. 2024లో భారత్ ఏ వన్డేల్లో విజయం సాధించలేకపోయింది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో భారత జట్టు ఒక వన్డే కూడా గెలువకపోవడం 45 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 1979లో భారత జట్టు వన్డేల్లో గెలుపొందలేదు.

36 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌తో టెస్టుల్లో..

టీమిండియా దాదాపు 36 సంవత్సరాల తర్వాత టెస్టుల్లో ఓటమిపాలైంది. స్వదేశంలో జరిగిన మూడు టెస్టుల్లో ఒక దాంట్లోనూ విజయం సాధించలేదు. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 36 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై కివీ జట్టు చేతిలో భారత జట్టు ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇంతకు ముందు 1988లో న్యూజిలాండ్ భారత్‌ను ఓడించింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం భారత క్రికెట్ జట్టుకు పెట్టని కోటగా ఉన్నది. అయితే, 19 సంవత్సరాల తర్వాత చిన్నస్వామి స్టేడియంలో భారత్‌ను న్యూజిలాండ్ ఓడించింది. చివరిసారిగా 2005లో భారత్ పాక్ చేతిలో ఓటమిని చవిచూసింది. న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్టులో టీమిండియా చెత్త రికార్డును సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు కేవలం 46 పరుగుల స్కోరుకే కుప్పకూలింది. స్వదేశంలో భారత జట్టు అత్యల్ప స్కోరుకే ఔటైంది. బెంగళూరు తర్వాత పుణే, ముంబయిలోనూ ఓడిపోయింది. 18 టెస్టు సిరీస్‌లు గెలిచిన టీమిండియా.. పుణే టెస్టు తర్వాత ఓడిపోయింది.

91 సంవత్సరాల తర్వాత వైట్‌వాష్..

2012లో స్వదేశంలో జరిగిన చివరి టెస్టు సిరీస్‌ను కోల్పోయిన భారత్.. ఆ తర్వాత వరుసగా 18 టెస్టు సిరీస్‌లను కైవసం చేసుకుంది. పుణే టెస్టు తర్వాత కూడా టీమిండియా ఎలాంటి పాఠాలు నేర్చుకోకుండానే.. ముంబయి వేదికగా జరిగిన టెస్టులో ఓటమిపాలైంది. భారత్‌లో న్యూజిలాండ్ టెస్టు సిరీస్ గెలవడం ఇదే తొలిసారి. అలాగే, 24 ఏళ్ల తర్వాత ఒక జట్టు స్వదేశంలో రెండు.. అంతకంటే అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. ఇంతకు ముందు 2000 సంవత్సరంలో దక్షిణాఫ్రికా రెండు టెస్టులను క్లీన్ స్వీప్ చేసింది. టెస్టుల్లో స్వదేశంలో మూడు, అంతకంటే ఎక్కువ మ్యాచుల్లో భారత్‌కు ఇదే తొలి క్లీన్‌స్వీప్. 1933 నుంచి టెస్టులు ఉండుతుండగా.. 91 సంవత్సరాల తర్వాత స్వదేశంలో టీమిండియా వైట్‌వాష్‌కు గురైంది. స్వదేశంలో టీమిండియాను వైట్‌వాష్ చేసిన జట్టుగా నాలుగో జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది.

పదేళ్ల తర్వాత బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ..

ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1–3 తేడాతో ఓడిపోయింది. 2024–25 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని పెర్త్‌లో 295 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. ఆ తర్వాత అడిలైడ్‌లో జరిగిన డేనైట్ టెస్టులో పది వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఇక బ్రిస్బేన్ టెస్టు డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా జట్టు 184 పరుగుల తేడాతో విజయం సాధించింది. సిడ్నీ టెస్టులో ఆరు వికెట్ల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా 10 ఏళ్ల తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3–1తో గెలుచుకుంది. భారత్ చివరిసారిగా 2014–15లో ఈ సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత స్వదేశంలో ఆస్ట్రేలియా 2–0తో విజయం సాధించింది. భారత్ పదేళ్ల తర్వాత వరుసగా రెండు టెస్టు సిరీస్‌లను కోల్పోయింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ చేతుల్లో పరాజయం పాలైంది. ఇంతకు ముందు 2014లో ఇంగ్లండ్ పర్యటనలో భారత్ 1–3తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో టీమిండియా 2–0తో ఓడిపోయింది.

పొగిడిన నోటితోనే గంభీర్, రోహిత్‌పై విమర్శలు..

బంగ్లాదేశ్‌పై భారత్ టెస్టు సిరీస్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ–గంభీర్ జోడీపై పలువురు క్రికెట్ విశ్లేషకులతో పాటు అభిమానులు ప్రశంసలు కురిపించారు. న్యూజిలాండ్‌తో పాటు ఆస్ట్రేలియాతో వరుసగా రెండు టెస్టు సిరీస్‌లను కోల్పోయిన నేపథ్యంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సొంత గడ్డపై సింహాలుగా పేరొందిన భారత జట్టు.. స్వదేశంలో అనూహ్యంగా ఓటమిపాలవగా.. పదేళ్ల తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్‌ను కోల్పోవడంతో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో టీమిండియాను ఆకాశానికి ఎత్తిన వారంతా.. ప్రస్తుతం విమర్శలు గుప్పిస్తున్నారు. ఓ వైపు మాజీ ఆటగాళ్లతో పాటు అభిమానులు సైతం వరుస పరాజయాల నేపథ్యంలో ఒంటిచేత్తో విజయాలు అందించిన హిట్‌మ్యాన్‌తో పాటు కోచ్ గంభీర్‌పై మండిపడుతున్నారు.

కోచ్‌గా బాధ్యతలు స్వీకరించే సమయంలో గంభీర్ బీసీసీఐ ముందు కొన్ని డిమాండ్లు పెట్టాడు. తనకు ఇష్టమైన కోచింగ్ స్టాఫ్‌ను ఎంపిక చేసుకోవడంతో పాటు జట్టులో అవసరమైన మార్పులు చేసుకునే వీలు కల్పించాలని డిమాండ్ పెట్టాడు. గంభీర్ పట్టుబట్టడంతోనే అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ దోస్చేట్‌ను అసిస్టెంట్ కోచ్‌లుగా నియమించింది. జహీర్ ఖాన్ కంటే మోర్నే మోర్కెల్‌కు ప్రాధాన్యం ఇస్తూ.. బౌలింగ్ కోచ్‌గా తీసుకువచ్చారు. అప్పటి నుంచి టీమిండియా బ్యాటింగ్ అధ్వాన్నంగా తయారైంది. బౌలింగ్‌లో కేవలం జస్ప్రీత్ బుమ్రా తప్పించి మిగతా ఎవరూ ప్రత్యేకంగా ఆకట్టుకోలేకపోయారు.

# సూపర్ స్టార్లు కాదు.. ఆడేవారినే జట్టులోకి తీసుకోవాలి

స్పోర్ట్స్ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ):జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్–గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ స్పందించాడు. యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. జట్టులో సూపర్ స్టార్ సంస్కృతి ఉందని.. తమకు సూపర్‌స్టార్లు వద్దని.. కేవలం మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు కావాలన్నాడు. జట్టు ఆట తీరును బాగుంటేనే రాణిస్తుందని.. సూపర్ స్టార్ అవ్వాలనుకునే వారు ఇంట్లోనే ఉండి.. ఆడుకోవాలని సూచించాడు. జూన్‌లో భారత్‌లో ఇంగ్లండ్ జట్టు పర్యటించనున్నది. అప్పటి వరకు ఏం జరుగబోతోంది.. టీమ్‌లో ఎవరుంటారు? ఎవరు ఉండరనే అంశంపై అందరూ చర్చిస్తున్నారని.. ఇది సాధారణ సమస్యేనని తాను నమ్ముతున్నానని హర్భజన్ పేర్కొన్నాడు.

మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు మాత్రమే జట్టులో ఉండాలని.. పేరు ప్రతిష్టల ఆధారంగా జట్టును ఎంపిక చేయొద్దని బీసీసీఐకి సూచించాడు. ఇదే చేయాలనుకుంటే.. కపిల్ దేవ్ సర్, అనిల్ భాయ్ (అనిల్ కుంబ్లే)లను తీసుకెళ్లాలని ఘాటుగా స్పందించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు కఠినంగా వ్యవహరించాల్సి ఉందని.. సూపర్ స్టార్ యాటిట్యూడ్‌తో జట్టు ముందుకు సాగదని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో భారీ స్కోర్ సాధించడంలో విఫలమయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమితో భారత్ ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే అవకాశాలను కోల్పోయింది.



పేలవమైన ఫామ్‌తో సతమతమవుతున్న క్రికెటర్లు ఏ ఫార్మాట్‌లోనైనా ఆడి ఇంగ్లండ్ టెస్టు పర్యటనకు ముందు తమను తాము నిరూపించుకోవాలని.. ప్రదర్శన ఆధారంగానే జట్టును ఎంపిక చేయాలని హర్భజన్ సూచించాడు. అది విరాట్ అయినా.. రోహిత్ అయినా.. మరెవరైనా కావచ్చని చెప్పాడు.ఏ ఆటగాడైన పెద్ద సూపర్ స్టార్ అనుకుంటే.. జట్టు కంటే సూపర్ స్టార్ కాదని స్పష్టం చేశాడు. భారత క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాలంటే కఠిన ప్రశ్నలు వేయాల్సిందేనన్నాడు. వాళ్లను వదిలేయాలని తాను చెప్పడం లేదని.. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆటగాళ్లను ఇంగ్లండ్ పర్యటనకు కొంత క్రికెట్ ఆడించి.. రాణించినట్లయితేనే ఎంపిక చేయాలని బీసీసీఐకి మాజీ ఆటగాడు సూచించాడు. విరాట్ 2024లో 11 టెస్టుల్లో 440 పరుగులు చేయగా.. సగటు 23.15గా ఉన్నది. ఈ గణాంకాలు వింతగా వింతగా అనిపిస్తాయని.. తాను కూడా ఆశ్చర్యపోయానని చెప్పాడు. బుమ్రా లేకపోతే భారత్ సిరీస్‌ను 5–0 లేదంటే 4–0 తేడాతో ఓడిపోయేదని మాజీ ఆఫ్ స్పిన్నర్ పేర్కొన్నారు. ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ ఇలా ఎవరు వచ్చినా బంతిని బుమ్రాకే ఇస్తున్నారని.. అతని ఎన్ని ఓవర్లు వేస్తాడని ప్రశ్నించాడు. దాంతోనే బుమ్రాకు ఇబ్బందికరంగా మారిందని.. బుమ్రా ఎన్ని ఓవర్లు వేయాలనేది టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించాలని మాజీ కెప్టెన్ స్పష్టం చేశాడు.



# సినిమా న్యూస్

## పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్..
## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్



మూవీ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ): మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.

## చైనా బాక్సాఫీస్‌నూ వదలని విజయ్‌సేతుపతి..
## మహారాజ అరుదైన రికార్డ్



మూవీ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ):కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి విడుదలై తెలుగు, తమిళ భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది మహారాజ . మక్కళ్ సెల్వన్ 50 గా వచ్చిన ఈ చిత్రానిక ఇకురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వం వహించాడు.మహారాజ గతేడాది నవంబర్‌లో చైనాలో 40 వేలకుపైగా స్క్రీన్సలలో విడుదలైన విషయం తెలిసిందే. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ Yi Shi Films అలీబాబా పిక్చర్స్ సంయుక్తంగా రిలీజ్ చేశాయి. అయితే చైనా బాక్సాఫీస్‌ను కూడా షేక్ చేస్తోంది మహారాజ. ఈ చిత్రం చైనాలో రూ.91.55 కోట్లు వసూళ్లు చేసింది. ఈ ఫిగర్‌తో చైనాలో2018 నుంచి అత్యధిక గ్రాస్ సాధించిన తొలి ఇండియన్ సినిమాగా మహారాజ అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది.ఈ విషయాన్ని చైనా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి యు జింగ్ అధికారికంగా తెలియజేస్తూ ట్వీట్ చేశారు. చైనాలో భారీ సంఖ్యలో థియేటర్లలో విడుదలైన భారతీయ సినిమాగా మహారాజ నిలిచింది. గతేడాది జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి జులై 12న ఎంట్రీ ఇచ్చింది. నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో కూడా టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది.

## నయనతారకు మరో షాక్..
## చంద్రముఖి నిర్మాతలు నోటీసులు



మూవీ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ): 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతారకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఈ డాక్యుమెంటరీ విషయంలో నయన్ న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ తమిళ స్టార్ ధనుష్ రూ.10 కోట్లకు దావా వేశారు. తాజాగా 'చంద్రముఖి' నిర్మాతలు కూడా నయన్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. చంద్రముఖి చిత్రంలోని కొన్ని క్లిప్పింగ్స్‌ను అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో వాడుకున్నారంటూ చిత్ర నిర్మాతలు నెట్‌ఫ్లిక్స్‌తోపాటు నయన్‌కు నోటీసులు జారీ చేశారు. రూ.5 కోట్లు పరిహారం కింద చెల్లించాలని అందులో డిమాండ్ చేశారు. ఈ నోటీసులపై నయన్ ఇంకా స్పందించలేదు.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను..



మూవీ న్యూస్,06 జనవరి(క్రాంతి న్యూస్ ): ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది.ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com